# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 10 డిసెంబర్ 2023 | 8 పేజీలు


## ధర్మపురిలో భక్తుల రద్దీ

సూర్య ధర్మపురి




(వివరాలు 2లో)

# మహిళ సాధికారత దిశగా

# ఉచిత బస్సు ప్రయాణం

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన కలెక్టర్
- ఆరోగ్య శ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంపు
- ఆర్టీసి బస్సులో జీరోచార్జీ టికెట్ తో ప్రయాణించిన కలెక్టర్
- హెవి డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన థర్డ్ జండర్లకు ఆర్టీసి డ్రైవర్లుగా నియామకం
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి








# నూతన ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం



దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
(కాంగ్రెస్)
మంథని నియోజకవర్గం

- తొలిసారి ఎన్నికైన ఏడుగురు ఎమ్మెల్యేలు
- మంత్రులకు శాఖల కేటాయింపు
- ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల మంత్రిగా శ్రీధర్ బాబు
- రవాణ,బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్



పొన్నం ప్రభాకర్
(కాంగ్రెస్)
హుస్నాబాద్ నియోజకవర్గం



మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్
(కాంగ్రెస్)
రామగుండం నియోజకవర్గం



గంగుల కమలాకర్
( బిఆర్ఎస్)
కరీంనగర్ నియోజకవర్గం



కవ్వంపల్లి సత్యనారాయణ
(కాంగ్రెస్)
మానకొండూర్ నియోజకవర్గం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

తెలంగాణ శాసన సభకు ఎన్నికైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు.వీరిలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన దుద్దిల్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ ఉన్నారు.వీరిలో ఐటీ,పరిశ్రమలు,శాసన సభ వ్యవహారాల మంత్రిగా శ్రీధర్ బాబుకు, రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్‌కు శాఖలను కేటాయించారు. నూతన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారంలో తొలిసారి ఎన్నికైన ఏడుగురు ఎమ్మెల్యేలు వుండటం విశేషం.



సంజయ్ కుమార్
(బిఆర్ఎస్)
జగిత్యాల నియోజకవర్గం



చింతకుంట విజయ రమణ రావు
(కాంగ్రెస్)
పెద్దపల్లి నియోజకవర్గం



అడ్లూరి లక్ష్మణ్ కుమార్
(కాంగ్రెస్)
ధర్మపురి నియోజకవర్గం



కల్వకుంట్ల సంజయ్
(బిఆర్ఎస్)
కోరుట్ల నియోజకవర్గం



మేడిపల్లి సత్యం
(కాంగ్రెస్)
చొప్పదండి నియోజకవర్గం



ఆది శ్రీనివాస్
(కాంగ్రెస్)
వేములవాడ నియోజకవర్గం

# మహిళా సాధికారత దిశగా ఉచిత బస్సు ప్రయాణం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు, మహిళా సాధికారతను సాధించే దిశగా ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కోన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మహాలక్ష్మి పథకం ద్వారా టిఎస్ ఆర్టీసి లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని, ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచే కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. కార్యక్రమంలో మొదటగా రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయం 10 లక్షల పోస్టర్ ను అధికారులతో కలిసి ఆవిష్కరించి అనంతరం తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని బస్సు ముందు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, వయసుతో సంబంధం లేకుండా బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులలో రాష్ట్ర సరిహద్దు వరకు ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఫోటో గుర్తింపు కార్డు ఆధారంగా జీరో చార్జీ టికెట్ అందించడం జరుగుతుందని, ఇది మహిళా సాధికారతకు దోహదపడడంతో పాటు ఆర్టీసి బస్సులో ప్రయాణం వల్ల మహిళలకు రక్షణ ఉంటుందని అన్నారు. ప్రతి మహిళా ఆర్టీసి బస్సులో ప్రయాణించాలని సూచించారు. అనంతరం బస్సులో పిల్లలు, మహిళలు, థర్డ్ జండర్ లతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రి నుండి కోర్ట్ చౌరస్తా, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, గీతాభవన్ మీదుగా బస్ స్టాండ్ వరకు కలెక్టర్ ప్రయాణం చేశారు. ప్రయాణ సమయంలో కలెక్టర్ తో పాటు ప్రయాణిస్తున్న మహిళా ఉద్యోగులు, విద్యార్థులకు, థర్డ్ జండర్లకు జీరో చార్జీ టికెట్ ను అందించారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి థర్డ్ జండర్ ఆర్టీసి డ్రైవర్ ను కరీంనగర్ జిల్లాలో నియమించే దిశగా, ఇప్పటికే హెవి డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన థర్డ్ జండర్ లను ఆర్టీసి డ్రైవర్లుగా నియమిస్తామని, ఆర్టీసీ డ్రైవింగ్ వృత్తిపై ఆసక్తి ఉన్న వారికి శిక్షణ కూడా ఇప్పిస్తామని, అందుకు అయ్యే ఖర్చును కూడా భరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఎసిపి మాదవి, జిల్లా వైద్యాధికారి కె.లలితాదేవి, డిడబ్ల్యుఓ సరస్వతి, డిసిహెచ్ఎస్. డాక్టర్ కృష్ణప్రసాద్, ఆర్టీసి 1 డిపో డియం ఎల్. మల్లేషం, డిపో2 డియం వి. మల్లయ్య వైద్యులు, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రజనీ కృష్ణ, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

**సూర్య, హుజురాబాద్:**



మాజీ సీఎం, టిఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర రావు త్వరగా కోలుకోవాలని కోరుతూ శనివారం హుజురాబాద్ పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో టిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసి, ఎన్నో అవమానాలు పడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప మనిషి కేసీఆర్ అని అన్నారు. ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమని, రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ చేసిన పోరాటాన్ని ప్రజలు మరువరని, ఆయన రాష్ట్ర అభివృద్ధి కోసం చేపట్టిన అనేక కార్యక్రమాలు ప్రజల మనసుల్లో నేటికీ ఉన్నాయని అన్నారు. ఆయన వెంటనే కోలుకొని తిరిగి రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటం చేస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు ధనవర్షరాజు, కౌన్సిలర్ కుమారస్వామి, హనుమాన్ దేవాలయ చైర్మన్ బాపురావు, బత్తుల సమ్మయ్య, తులసి లక్ష్మణమూర్తి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్:**



కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం సుల్తానాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేగులం అబ్బాయి గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియా గాంధీ నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం సంతోషకరమని అన్నారు. సంధ్య గాని మరిన్ని పుట్టినరోజు జరుపుకోవాలని, అయోరారోగ్యాలతో వర్ధిల్లాలని ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మినపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, ధన్నాయక్ దామోదర్ రావు, పన్నాల రాములు చిలుక సతీష్, ముస్త్యాల రవీందర్, కల్లేపల్లి జానీ, అమీరిశెట్టి రాజలింగం, ఉస్తెం గణేష్ , అమిరిశెట్టి తిరుపతి, మేడి శ్రీనివాస్, మేకల పోచాలు, ఎండి అమినోద్దీన్, ముబీన్, గరిగే శ్రీనివాస్, రౌతు రవీందర్, మెంగేని శ్రీనివాస్, ఫహీం, ఈర్ల శేఖర్ తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి భీమా డబ్బులు అందజేత

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల మృతి చెందిన హుజురాబాద్ పట్టణంలోని మాధవ పురుషుల పొదుపు సంఘములోని సభ్యుడు ముద్దమల్ల క్రాంతి కుమార్ మృతి చెందగా భీమా డబ్బులు ఆయన భార్య సౌజన్య కు సామూహిక నిధి నుండి 31,250 రూపాయలను శనివారం అందజేశారు. సంఘ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు తౌర్రి రవి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు కొలిపాక కార్తీక్, సంఘ సభ్యులు పసుల స్వామి, దండగుడుం అశోక్, సమితి ఘణకులు గాజ రమేష్, సంఘ ఘణకులు ప్రతాప మహేష్, మృతుని తల్లి పోచమ్మ, సోదరుడు రాజేంద్రప్రసాద్, పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అయప్ప శరణు గోషతో మార్మోగిన అరట్టు ఊరేగింపు

**సూర్య, హుజురాబాద్**



స్వామియే శరణం అయప్ప అనే నామ స్మరణతో హుజురాబాద్ పట్టణంతో పాటు కొత్తపల్లి గ్రామం లో శనివారం మార్మోగింది. అరట్టు ఉత్సవంలో భాగంగా హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో గల అయ్యప్పస్వామి దేవాలయం నుండి స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని పట్టణంలోని పురవీధుల గుండా ఉరేగింపుగా వనయాత్రకు తీసుకువచ్చి పట్టణ శివారులోని శ్రీనాగేంద్రస్వామి ఆలయం వద్ద అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి చక్రస్నానం చేయించి, పంచామృతాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తుల కోలాటాలు ప్రదర్శించగా పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం కొత్తపల్లి అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనాగేంద్రస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు పందిళ్ల భాస్కర శర్మ, గురు స్వాములు మోతే తిరుపతి, శ్రీపాద రమేష్, ఆలయ నిర్వాహణ కమిటీ కొత్త అశోక్ రెడ్డి, ఈదులకంటి రవీందర్ రెడ్డి, పానుగంటి సత్యనారాయణ, శివనాధుని వేణు, కన్నన్ దోరైరాజ్, వెంకట్రావు, పిల్లి సమ్మయ్య, గుడ్డేల్లుల సమ్మయ్య, వర్ధినేని రవీందర్ రావు, గంగాధర్ రెడ్డి, చౌక్కారపు యాదగిరి, సబ్బని సదానందం, తిరుపతి, సంగెం ఐలయ్య, సతీష్ గౌడ్, కుమార్ స్వామి తో పాటు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## చింతగుంటలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య,కరీంనగర్ రూరల్**



కొత్తపల్లి మండలం చింతగుంట గ్రామం ప్రగతి నగర్ కాలనీలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంకణాల అనిల్ కుమార్ గుప్తా చింతకుంట విలేజ్ ప్రెసిడెంట్ భూపతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మడుపుమొహనాచారి,ఎస్టీ సెల్ ప్రజెంట్ శ్రవణ్, నాయక్ కిసాన్ సెల్ మండల ప్రెసిడెంట్ లావణ్య, నాగ ప్రసాద్ తాటిపల్లి వేణుగోపాల్,రంగా నాయక్, సుధాకర్, అందే శంకర చారి, షర్టు బాలయ్య రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు,

## సోనియా జన్మదినం సందర్బంగా రోగులకు పండ్లు పంపిణీ

**సూర్య, చొప్పదండి**



కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 78 వ జన్మదిన వేడుకలు చొప్పదండిలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి శంకర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు సోనియా గాంధీ పార్టీకి అందించిన సేవలను కొనియాడారు. దేశం కోసం సోనియా తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు కొట్టె అశోక్, పెరుమాళ్ళ గంగయ్య, ముద్దసాని రంగన్న, గుర్రం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని హత్య చేసిన కొడుకు అరెస్టు

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పూసాల లో తండ్రిని హత్య చేసిన నిందితుడిని శనివారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ సీఐ జగదీష్ మీడియా సమావేశంలో నిందితుని వివరాలను వెల్లడించారు. నిందితుడు తీగల రాజేశం గతంలో 2002 సంవత్సరంలో కాచాపూర్ గ్రామంలో తీగల కనకయ్య అనే వ్యక్తిని చంపి అట్టి కేసులో జైలుకు వెళ్లి రావడం జరిగిందని, జైలు నుండి తిరిగి వచ్చిన తర్వాత కూడా ఎలాంటి పని చేయకుండా ఖాళీగా ఉండటం వల్ల తండ్రితో గొడవలు జరిగాయని, ఈ క్రమంలో శుక్రవారం మృతుడు తీగల నరసయ్య ఐకెపి సెంటర్ లో ధాన్యం ఆరబెట్టుటకు వెళ్లగా తండ్రి కొడుకుల మధ్య గొడవ జరిగడంతో నిందితుడు కోపంతో పెద్ద బండరాయి తీసుకొని మృతుడు నరసయ్య తలపై కొట్టగా తల పగిలి అక్కడికక్కడే చనిపోయినాడని, శనివారం నిందితుడిని పట్టుకొని అరెస్టు చేయడం జరిగిందని సిఐ జగదీష్ తెలిపారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ ఎస్సై విజేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మపురి లో భక్తుల రద్దీ

**సూర్య ధర్మపురి:**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక మాసం చివరి శనివారం సందర్భంగా అదిక సంఖ్యలో భక్తులు క్షేత్రానికి తరలి వచ్చారు. గోదావరి నదిలో స్నానం ఆచరించిన భక్తులు ముందుగా శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న అనంతరం అనుభంద దేవాలయములైన శ్రీ ఉగ్ర నరసింహస్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయములను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఆధ్వర్యంలో అన్ని వసతులు ఏర్పాటు చేశారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని కోమిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలసి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది పార్టీ నాయకులు సురబి అశోక్ మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని, డిసెంబర్ తొమ్మిది నాడు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సోనియా గాంధీ నెరవేర్చారని, ఆమె జన్మదినానికి తెలంగాణ ఆవిర్భావానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని పేర్కొన్నారు. సాటి మహిళలపై అపార గౌరవం కలిగిన సోనియా గాంధీ అభిష్టాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆమె జన్మదినం రోజున రాష్ట్ర మహిళా మణులందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని దాంతోపాటు రాష్ట్ర ప్రజలందరికీ రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా పదిలక్షలకు పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు కూడా ఈ రోజు నుంచే అమలవడం రాష్ట్ర ప్రజల అదృష్టమని హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ కి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పార్టీ సీనియర్ నాయకులు పొట్ట రాజేశ్వర్, వెలుముల రాంబాబు, సంగు గంగాధర్, కడకుంట్ల గంగాధర్, చిదుకు కృష్ణ, అంబటి హనుమాన్లు, పెంట ప్రణయ్, తాండ్ర నర్సయ్య, కృష్ణమూర్తి, నాగరాజు, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు

## ఆపన్న హస్తం అందించిన రెడ్డిపల్లి సర్పంచ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు ఉయ్యాల చందర్ ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి కింద పడి ఆకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ పోతుల నర్సయ్య శనివారం హుటహుటిన వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించి మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపి తక్షణ సహాయం నిమిత్తం 2000 రూపాయలను అతని కూతురు, కుమారులకు అందించారు. సర్పంచ్ వెంట వార్డు మెంబర్లు విజయ - రాజు, రాజయ్య, మండల వికలాంగుల సంక్షేమ అధ్యక్షుడు పైడిమల్ల శ్రీనివాస్, ఎలుబాక రాజయ్య, బొంగోని ఎల్లయ్య పాల్గొన్నారు.

# సర్వజనుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**- ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు - కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్రంలోని నిరుపేద, మధ్య తరగతి ప్రజలతో పాటు సర్వజనుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ప్రణవ్ బాబు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల అండతో అధికారంలోకి వచ్చిందని అన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ప్రజా ఉపయోగ పనులు చేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. అందుకే



కాంగ్రెస్ పార్టీ పై నమ్మకంతో ఈ ఎన్నికల్లో ప్రజలు స్వతంత్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే మెజారిటీ ఇచ్చారని అన్నారు. అందు కోసమే సోనియా జన్మదినం సందర్భంగా రెండు గ్యారెంటీలను ప్రభుత్వం ప్రారంభించింది అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇవ్వడం వల్ల వారు తమ కాళ్లపై తాము నిలుచుంటామని ధీమా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, కొల్లూరి కిరణ్, కసుబోజుల వెంకట్, రమేష్, గూడెపు సారంగపాణి, సాహెబ్ హుస్సేన్, కొలిపాక శంకర్, ఆలేటి సుశీల, సునీత, పుష్పలీల, కొలిపాక శంకర్, అప్సర్, కౌశిక్, ఖలీద్ హుస్సేన్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, ఎర్ర రవీందర్, విల్సన్, సందమల్ల నరేష్, చందమల్ల బాబు, బిఆర్ గౌడ్, ఎస్కే జలీల్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, రజియా, జరీనా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

౦ హుజురాబాద్ రూరల్ లో....

హుజురాబాద్ మండలం చెల్పూర్ లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో వేల్పుల విజయ్ కుమార్, బాబాజీ, నాగరాజు, గద్దల శ్రీధర్, మారేపల్లి రాకేష్, కాల్వ శివ రెడ్డి, కంది నరసింహారెడ్డి, చిన్నక్క, ప్రతాపరెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా తిమ్మాపూర్ మండలం మహత్మనగర్ లోని మానసిక వికలాంగుల పాఠశాలలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి,పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దుర్గా ప్రసాద్,గూడ కమలాకర్,బోయిని వెంకటేశ్,నౌమన్,అశోక్, ఏళ్ల రెడ్డి, సమద్, చంద్రమౌళి,సంపత్,దుర్శేటి శ్రీనివాస్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## కాశెట్టి శ్రీనివాస్ కు నాయకుల పరామర్శ

**సూర్య,కరీంనగర్ రూరల్**



కరీంనగర్ రెండో డివిజన్ బి ఆర్ ఎస్ కార్పొరేటర్ కాశెట్టి శ్రీనివాస్‌ను పలువురు బిఆర్ ఎస్ నాయకులు పరామర్శించారు. కాశెట్టి శ్రీనివాస్ మాతృమూర్తి కాశెట్టి రంగమ్మ ఇటీవల స్వర్గస్తులైన సంగతి తెలిసిందే. కాగా శనివారం తీగలగుట్టపల్లిలోని స్వగృహంలో నాయకులు వరాల శ్రీనివాస్, గారు బొమ్మకల్, బొమ్మకల్ ఎంపీటీసీ సభ్యులు వెంగల్ దాస్ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ శెట్టి జగన్ పటేల్,సింగిల్ విండో డైరెక్టర్ మాదాసు వెంకన్న పటేల్, కాంరెడ్డి భాస్కర్ రెడ్డి,సాయవేణి సదానందం తదితరులు కాశెట్టి రంగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో లో ఘనంగా పేరంట్స్ కి మస్తీ




**సూర్య,కరీంనగర్ రూరల్**

స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో శనివారం పేరంట్స్ కి మస్తీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లలకు మంచి గుణాలతో పాటు ఉత్తమంగా ఎదిగే లక్షణాలను తెలియపర్చాల్సిన అవసరం ఎంతగానో ఉందని పిల్లలను సన్మార్గంలో పయనించే విధంగా ప్రోత్సాహం అందించాలన్నారు.పిల్లలు వారి తల్లిదండ్రులు నిర్దేశించిన మాటలను మరియు బాటను అనుసరించాలని దిగ్విజయంగా ముందుకు పయనించాలని కోరారు. నేటి పోటీ ప్రపంచంలో చాలా మంది తల్లిదండ్రులు పని ఒత్తిడి వలన శ్రద్ధ వహించకపోవడం పట్ల విద్యార్థులు దురలవాట్లకు బానిస అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 250 మంది తల్లిదండ్రులు వివిధ సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి అహ్లాదకరమైన వాతావర్ణాన్ని రెట్టింపు చేశారని.కార్యక్రమంలో భాగంగా ఏక్ మినెట్, క్యారమ్స్, మ్యూజికల్ చేర్, జానపదనృత్యాలు, ఎక్మినట్, తదితర కార్యక్రమాలు చాలా అలరించాయన్నారు. సుమారు 200 పైగా తల్లిదండ్రులు పాల్గొని వారి పిల్లలతో కలసి పటు పోటీలలో పాల్గొని పట్ల ప్రేమ వాత్సల్యాన్ని చూపించి ఆనందాన్ని పెంపొందించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు శాశ్వత గుర్తింపు కార్డులు అందచేత

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ రమేష్,పట్టణ అధ్యక్షుడు దండే రాజయ్య ఆధ్వర్యంలో జిల్లా శాశ్వత సభ్యత్వాల గుర్తింపు కార్డులు చొప్పదండి పట్టణం లోని చేనేత సహకార సంఘ భవనంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఇప్పనపెల్లి సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లాల కృష్ణహరి, మండల గౌరవ అధ్యక్షులు గాజంగి రాములు, జిల్లా కార్యదర్శి ఎన్నం మునిందర్, మండల ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి రమణయ్య,చేనేత సహకార సంఘం అధ్యక్షుడు అనుమండ్ల నర్సయ్య,గాజంగి మల్లేశం, పొరండ్ల శ్రీనివాస్.,వంగ నరేష్, సామల శ్రీనివాస్. ఎలిగేటి మల్లేశం. ఎన్నం మనోహర్. దూస రమేష్. అలుస లక్ష్మీనారాయణ. వొల్లాల నాగేష్. సిరిపురం శ్రీనివాస్. గుండ నర్సయ్య కల్యాణపు శ్రీనివాస్. దూస సతీష్. బోగ లక్ష్మణ్. ప్రసాద్. అలిశెట్టి ఇస్తరయ్య. బిల్లా రమేష్. పచ్చునురి లక్ష్మీపతి. దుస మురళి. గుడిమల్ల భుమేష్. చిందం భూపతి. పోలు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘ కరీంనగర్ పట్టణ యువజన అధ్యక్షులుగా తణుకు సాయి

**- మహిళా అధ్యక్షురాలుగా రావికంటి భాగ్యలక్ష్మి**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘ అధ్యక్షులుగా తణుకు సాయి కృష్ణ , మహిళా సంఘ అధ్యక్షురాలిగా రావికంటి భాగ్యలక్ష్మి నియమితుల య్యారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నగునూరి రాజేందర్ శనివారం నియమక ఉత్తర్వులను ఆర్యవైశ్య ప్రముఖుల సమక్షంలో తణుకు సాయి , రావి కంటి భాగ్యలక్ష్మి కి అందజేశారు. ముఖ్యంగాఆర్యవైశ్య సంఘ యువజన, మహిళా విభాగానికి నూతనంగా నియమితులైన సాయి, భాగ్యలక్ష్మిలు బీద ఆర్యవైశ్యులకు సహాయ సహకారాలు అందిస్తూ, ఆర్యవైశ్యుల ఐక్యత , అభివృద్ధి , సంఘ పటిష్టత కోసం కృషి చేయాలని పట్టణ అధ్యక్షులు నగునూరి రాజేందర్ ఈ సందర్భంగా సూచించారు. ఇరువురు రెండేళ్ల పాటు పదవి లో కొనసాగుతారని నియామకపు ప్రకటనలో తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రతినిధులు,ముఖ్య అతిథులు రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్న కృష్ణ ,మాజీ జిల్లా అధ్యక్షులు ఏవి మల్లికార్జున్ , జిల్లా ప్రధాన కార్యదర్శి శివనాధుని శ్రీనివాస్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తొడుకునూరి కరుణాకర్ , వాసవి సేవాదళ్ అధ్యక్షులు రాచమల్ల ఆంజనేయులు , సేవా కేంద్రం డైరెక్టర్ కొమురవెల్లి వెంకటేశం, తొడుకునూరి హరి ప్రసాద్, కైలాస నవీన్, ఏవీఎం మల్లికార్జున్, సుద్దాల వెంకటేష్, దేవిశెట్టి నవీన్, సాయి ప్రభు, పెద్ది వేణు, కిట్టు ,సామ ఆకాష్, బంగారు, చిట్టి మల్ల రాహుల్, అల్లంకి సంతోష్ ,అయితే సూరజ్, నిఖిల్ ,సాయిరాం ,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య - మానకొండూర్**



తెలంగాణా ప్రజల ఆకాంక్ష మేరకు సోనియాగాంధీ తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణా రాష్ట్ర ప్రదాత సోనియాగాంధీ అని డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్ అన్నారు. మానకొండూర్ నియోజవర్గ కేంద్రంలో సోనియాగాంధీ 77 వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు అనంతరం కేక్ కోసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో గెలిపించి ఆమె రుణం తీర్చుకున్నారని తెలిపారు. సోనియా జీవితం దేశాప్రగతికి అంకితం అన్నారు. సోనియా భారతదేశానికి రెండు సార్లు దేశాప్రదాని ఆయె అవకాశం వచ్చిన త్యాగం చేసిన గొప్ప త్యాగ మూర్తి అని కొనియాడారు. తెలంగాణా ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణా ఇచ్చిన దేవత సోనియాగాంధీ తన జన్మదినాన 4 కోట్ల ప్రజాల కోరికను నెరవేర్చిన దేవత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, ఎరవేణి రామాంజనేయులు, గసికంటి సంపత్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుమల్ రెడ్డి, దేవేంద్ర, కవిత, మల్లికార్జున్, సారయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు..

## బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులకు వినతి

**సూర్య గన్నేరువరం**



కరీంనగర్ నుండి వయా గుండ్లపల్లి గన్నేరువరం మండల కేంద్రం నుండి ఇల్లంతకుంట వరకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గుండ్లపల్లినుండి బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు చాలా ఇబ్బంది గురవుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన శుభ సందర్భంగా ఈ రూట్లో బస్సు నడిపించి ప్రయాణికులకు సౌకర్యం కల్పించగలరని విన్నవించడం జరిగింది. దీనికి ఆర్టీసీ అధికారులు సానుకూలంగా స్పందించారు. దీనిలో బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపత్ ఉదయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి పుల్లెల రాములు, సభ్యులు బండారి కళ్యాణ్ పాల్గొనడం జరిగింది.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

**సూర్య, చొప్పదండి**



ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకుని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి కొత్తూరు మహేష్ ఆధ్వర్యంలో చొప్పదండి మండల కేంద్రంలోనీ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రదాతగా వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.వారికి పుట్టినరోజు కానుకగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు మంచి మెజారిటీతో కాంగ్రెస్ పార్టీకి అధికారం అందించడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అన్వేష్, చింటు, అఖిల్, సన్నీ, బండారి రాజేష్, పవన్, హేమంత్, అక్షయ్, ఓంకార్, నరేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ఫ్రీ బస్ ట్రావెలింగ్ స్కీం బంపర్ సక్సెస్

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల శ్యాం సుందర్ రెడ్డి**

**సూర్య, వీణవంక**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీం లలో ఒకటైన మహాలక్ష్మి ఫ్రీ బస్సు ట్రావెలింగ్ స్కీం ను శనివారం తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదినం రోజున ప్రారంభించడంతో మహిళల నుండి బ్రహ్మాండమైన ఆదరణ లభిస్తుందని, ఈ స్కీం వల్ల మహిళ లోకం సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల శ్యాం సుందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మహిళల కల సాకారం నెరవేరిందని, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాడి రాజీరెడ్డి, మాజీ సర్పంచ్ మ్యాక వీరయ్య, హరీష్ రెడ్డి, సంధి సురేందర్ రెడ్డి, అడిగోప్పల సంపత్, వెంకన్న, యాదగిరి, నల్ల కొండల్ రెడ్డి, రషీద్, నిమ్మల సమ్మయ్య, చింతిరెడ్డి కోమల్ రెడ్డి, మాదాసు సునీల్, మండల గట్టయ్య, కుమార్, అజ్జు, ఐలయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

## - ఇందిరా భవన్ లో కేక్ కట్ చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి శనివారం తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కేక్ కట్ చేశారు, కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు నిరుద్యోగుల ఆత్మ బలిదానాలకు ముగింపు పలుకాలని, తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చేందుకు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేశారని అన్నారు. సోనియా గాంధీ



నిర్ణయం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందన్నారు. దశాబ్దాల తెలంగాణ ప్రజల కల నెరవేర్చిన దేవత సోనియా గాంధీ అని కొనియాడారు. ఉద్యమ నాయకుడిగా కెసిఆర్ కు రెండు సార్లు అధికారం అప్పగించిన స్వార్థ పూరిత రాజకీయలతో ఉద్యమ ఆకాంక్షలు మరిచారన్నారు. కెసిఆర్ నియంత పాలనకు చరమ గీతం పాడాలని,ప్రజలు మార్పు రావాలని కోరుకున్నారు. కాంగ్రెస్ కు అధికారం అప్పగించారని చెప్పారు. కేవలం 38 లక్షల తో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టే అవకాశమున్నా రీడిజైనింగ్ పేరిట లక్ష కోట్లు ప్రజల పై అప్పుల భారం మోపారని ఆరోపించారు. కాళేశ్వరం నిర్మాణ లోపాలు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పై ఉంది. తుమ్మిడిహెట్టి నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉంది అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమాన విద్యా అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు.




## మహాలక్ష్మి పథకాన్ని మహిళలు సద్వినియోగంచేసుకోవాలి

**సూర్య, కోరుట్ల టౌన్**



తెలంగాణ రాష్ట్రములో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహా లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రాఫిక్ ఇంచార్జి టి.ప్రమీల, కాంగ్రెస్ పట్టణా ధ్యక్షుడు తిరుమల గంగాధర్ అన్నారు. మహాలక్ష్మి పథకాన్ని కాంగ్రెస్ శనివారం ముఖ్యమంత్రి ప్రారంభించగా కోరుట్ల బస్సు డిపోలో ఈ పథకాన్ని జెండా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఆధార్ కార్డు లేదా ఏదైనా తెలంగాణలోని గుర్తింపు కార్డు చూపించి ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి,సెక్యూరిటీ సిబ్బంది ఏ.డి.సి ఎన్ కె రావు, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్, కాంగ్రెస్ నాయకులు వీరవల్లి దశరథం ఉద్యోగులు, బస్టాండ్ లోని ప్రయాణికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్య సమితి సభ్యుడుగా రాపాక సాయి

**సూర్య జగిత్యాల**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 69వ జాతీయ మహాసభలను దేశ రాజధాని అయిన ఢిల్లీలో శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కమిటీలో జగిత్యాల జిల్లా వాసులకు సముచిత స్థానం దక్కింది. తెలంగాణ రాష్ట్ర కార్య సమితి సభ్యుడిగా రాపాక సాయి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జిల్లా నుండి మనువాద నందు, నేరేటి మనోహర్, మదవేణి సునీల్ లను ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. జానారెడ్డి నియమించినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాల జిల్లాలో అనేక విద్యారంగ సంస్థల మీద అలుపెరగని పోరాటం చేస్తామని అలాగే విద్యార్థికి ఎలాంటి సమస్య వచ్చిన ముందుండి సమస్య సాధనకై శ్రమిస్తామని వారు వెల్లడించారు. మాకు ఈబాధ్యతలను అప్పజెప్పినం దుకు రాష్ట్ర శాఖకు పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇంటర్ విద్య అభ్యసిస్తున్న రోజుల నుండి విద్యార్థి పరిషత్ సామాన్య కార్యకర్తగా ఎన్నో ఉద్యమాలు చేస్తున్నప్పుడు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం, పోలీస్ వ్యవస్థ మా ఉద్యమాలను అణిచివేసే విధంగా ప్రశ్నించే గొంతుకలుగా మవిధానాలను వినిపిస్తే అణిచివేయ దానికి అనేక అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేసిన ఏనాడు కూడా వెనకకు తగ్గకుండా పనిచేశామన్నారు. రాష్ట్రశాఖ మామీదఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ ఇకముందు కూడా అనేక ఉద్యమాలు చేసిఈజాతీయ పునర్నిర్మాణంకోసం పనిచేస్తున్న ఏబీవీపీలో మావంతు పాత్ర పోషిస్తామని వారు పేర్కొన్నారు.

## మెట్ పల్లి బస్టాండ్ లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని కొత్త బస్టాండ్ లో కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేశారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం మరియు రాజీవ్ ఆరోగ్య సాయం పది లక్షల సహకారం వంటి మొదటి రెండు గ్యారెంటీ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు సోనియాగాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు నాయకులకు పాలా అభిషేకం చేశారు. అనంతరం పటాకులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. మహిళా మణులు ఉచిత ఫ్రీ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని మహిళలను కోరారు. మహిళలకు ఫ్రీ బస్ టికెట్ల గురించి అవగాహన కల్పించారు. అలాగే మహిళా మణుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండలాధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ యామరాజయ్య, ఎర్రోళ్ల హనుమాన్లు, పూదరి నర్సాగౌడ్, జెట్టి లక్ష్మణ్, ఇట్టెడి ప్రతాపరెడ్డి,రాంప్రసాద్, దుర్గం శేఖర్,లక్ష్మీనారాయణ, బొడ్ల ఆనంద్, వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మహిళలు మరియు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**సూర్య ధర్మపురి**

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నంది విగ్రహం వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు, మహిళా కౌన్సిలర్లు కేక్ కట్ చేసి సోనియా గాంధీకి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా స్థానిక బస్టాండ్ లో మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారితకు ప్రభుత్వం కృషి

### - ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సూచరిత

**సూర్య జగిత్యాల**




రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారితకు కృషి చేస్తుందని అందులో భాగమే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయణమని కరీంనగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సూచరిత అన్నారు. జగిత్యాల లో శనివారం మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఆర్ ఎం సూచరిత జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ సునితతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆర్ ఎం సూచరిత మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి డిపో మేనేజర్లు మహిళలు కావడం రాష్ట్రంలో మహిళా సాధికారితకు అడుగులు పడుతున్నాయనడంకి నిదర్శనన్నారు. కరీంనగర్ రీజియన్ పరిధిలో11 డిపోలున్నాయని అందులో 810 బస్సులుండగా ప్రతిరోజు మూడున్నర లక్షల కిలోమీటర్లు నడుస్తూ 2.50 లక్షల మంది ప్రయాణికులను వివిధ ప్రాంతాలకు చేరవేస్తూ ఆర్టీసీ ప్రజల్లో మంచి ఆదరణ పొందుతుందని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని 3 డిపోల్లో 200 బస్సులు 75 వేల కిలోమీటర్లు బస్సులు తిరుగుతూ 55వేల మంది ప్రయాణికులను ప్రతిరోజు చేరవేస్తున్నాయని సూచరిత అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ఆదరించాలని కోరారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని ఆర్ ఎం తెలిపారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**సూర్య,రాయికల్**

రాయికల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జాతీయ నేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సోనియా గాంధీ బర్త్ డే కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రావు,పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ లు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియమ్మ జన్మదిన వేడుకలను సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టిందని, అట్టి పథకాన్ని మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా వినియోగించుకోవాలని సూచించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన గుర్తింపు కార్డులు చూపించి ప్రయాణం ఉచితంగా చేయవచ్చని తెలిపారు. గత తొమ్మిదేళ్ల టీఆర్ఎస్ నియంతృత్వ పాలనలో అనేక హామీలు ఇచ్చి ప్రజలను వయవంచన చేసినారని,గడీల పాలన నుండి విముక్తి కలిగి తెలంగాణ ప్రజలు స్వేచ్ఛయుత ప్రజాస్వామ్యం వైపు అడుగులు వేయ్యడం శుభ సూచకం అని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ లు తప్పక అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుర్రం మహేందర్ గౌడ్,ఎద్దండి దివాకర్ రెడ్డి, కోయ్యడి మహిపాల్ రెడ్డి, ఎద్దండి భుమరెడ్డి, షంషీర్, లక్ష్మీనారాయణ, గన్నవరం ప్రభాకర్, రెడ్డి,రాజశేఖర్,మహమ్మద్ షాకీర్, సాగర్, ఖలీల్, సతీష్, రాంకీ, సాయి, రాకేష్ నాయక్, భూమయ్య, మహేష్ గౌడ్, మోబిన్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ

**సూర్య ఎండపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ ఇప్పల లక్ష్మి భర్త లచ్చయ్య" శుక్రవారం రోజున అనారోగ్యం తో మరణించగా వారి కుమారుడు ఇప్పల మల్లేశం, వారి కుటుంబ సభ్యులను శనివారం రోజున పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ గూడ రామ్ రెడ్డి, ఎండపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్, కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పదిరె నారాయణరావు, గంగాధరి శేఖర్, పడిదం వెంకటేష్, గాదం భాస్కర్, దుర్గం కృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సూర్య పెద్దపల్లి

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**- ప్రతి మహిళకు ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం**

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే వివిధ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కోరారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ ఇక్కడి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన మహాలక్ష్మి, చేయూత పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రెండు కొత్త పథకాలను ప్రజల కోసం ప్రారంభించడం సంతోషకరమని



అన్నారు. చేయూత పథకం క్రింద రాజీవ్ ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద 1600 రకాల రోగాలకు 1300 ఎంపానల్మెంట్ ఉన్న ఆస్పత్రులలో చికిత్స అందించడం జరుగుతుందని, ఇవాల్టి నుండి రూ.10 లక్షల వరకు నగదు రహిత చికిత్స ప్రజలకు అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ తెలిపారు. మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకైనా మహిళలు, ట్రాన్స్ జెండర్ లు ఆర్టీసీ సంస్థకు చెందిన పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చని, మహిళలు వారి దగ్గర ఉన్న ప్రభుత్వ గుర్తింపు కార్డు బస్సులో చూపించి ఉచిత ప్రయాణం



చేయవచ్చని అన్నారు. అనంతరం మహాలక్ష్మి, చేయూత పథకాలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. మహాలక్ష్మీ పథకం క్రింద ఉచిత బస్సు ప్రయాణాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, రామగుండం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్, ఆర్టీసీ ప్రతినిధులు, ఆరోగ్యశ్రీ ప్రతినిధి సతీష్ కుమార్ తదితరులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**- షష్టిపూర్తి చేసుకున్న సోనియా**

**సూర్య ముత్తారం**



గత 60 ఏళ్ల ఆకాంక్ష ఫలించిన దివ్య దినం.. రాష్ట్రమిచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ముత్తారం మండల కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ పార్టీ మహిళామణుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శనివారం రోజు ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళల చేత ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కటింగ్ చేసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుందని నిరూపణ చేయడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్, సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, అడవి శ్రీరాంపూర్ ఎంపీటీసీ దొడ్డ గీతా రాణి, మాజీ ఎంపిటిసి మల్యాల రాజయ్య, ముత్తారం మాజీ సర్పంచ్ తాటిపాముల వకుళారాణి శంకర్, గాధం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల అధ్యక్షులు, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల మహిళా సోదరీమణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం పై ఆగ్రహం

**- ఎమ్మెల్యే కు సమాచారం ఇవ్వరా ?**

**- కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ రాజయ్య**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం నిర్వహణపై కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ రాజయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ముందు విలేకరులతో మాట్లాడారు. అధికారికంగా ఎన్నికైన ఎమ్మెల్యే కు వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం కు సమాచారం ఇవ్వరా ? అని ప్రశ్నించారు. మార్కెట్ కు సంబంధించిన జమ, ఖర్చులు ఎమ్మెల్యే సమక్షంలో తెలియజేయాలి. లెక్కలను గోల్మాల్ చేసేందుకు, అవినీతిని కప్పిపుచ్చేందుకు త్వరగా సమావేశం నిర్వహించారని ఆరోపించారు. ప్రతి పైసా లెక్క చెప్పేవరకు ఎవరిని వదిలిపెట్టేది లేదని అన్నారు. ఎమ్మెల్యే కు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడేపు వెంకటేశం కాంగ్రెస్ నాయకులు గంట రమేష్ , సాంబిరెడ్డి , డి వి ఎస్ మూర్తి, తదితరులు ఉన్నారు.

## ప్రేమాస్వరూపి క్రీస్తు....

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి పట్టణం క్రిస్టియన్ కాలనీలోని పులిపాక అబ్రహం నివాస ప్రాంగణంలో ముందస్తు క్రిస్మస్ వేడుకను శనివారం గాడ్స్ చర్చి వారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దేశ స్వేచ్ఛ సంపాదకీయుడు, పాస్టర్ పల్లె శాంతిరాజు పాల్గొని, మాట్లాడారు. సమాజంలో వెలివేయబడిన వ్యక్తులను క్రీస్తు తన ప్రేమతో అక్కున చేర్చుకున్నాడన్నారు. అందరిన్ని ఒకేలా ప్రేమించే నిష్పాక్షపాతి అని, అయన అందరికి ప్రభువని తెలిపారు. ఈ క్రిస్మస్ పండుగ వాతావరణంలో బీదల అవసరాలు తీర్చాలని పిలుపునిచ్చారు. రుచిత, వినూత్న క్రైస్తవ గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మహిళలకు, ట్రాన్స్ జెండర్స్ కి వస్త్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా పెద్దలు శ్రీమాను, పల్లె అశోక్, పులిపాక ఆశకిరణ్, పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను విస్మరిస్తే.. ప్రజల గొంతుకగా నిలుస్తాం....

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొంది నేడు పెద్దపల్లి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన చింతకుంట విజయ రమణారావుకి బీఎస్పి పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జీ దాసరి ఉష శుభాకాంక్షలు తెలిపారు. శనివారం పెద్దపల్లి జిల్లా బీఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రధానంగా ప్రజలకు కావలసిన కొన్ని అంశాలను వివరించారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే అధికారాన్ని ఇచ్చింది ప్రజాస్వామ్యంపై నమ్మకం కల్పించేలా పాలన ఉండాలన్నారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన నాయకులను ప్రశ్నించే హక్కు కూడ వుందన్నారు. అన్యాయం, అవినీతి ఎక్కడ జరిగినా ముందు వరుసలో బహుజన్ సమాజ్ పార్టీ ఉండి ప్రజల శ్రేయస్సు కోసం అలుపెరుగని పోరాట%శీ% చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, జిల్లా మహిళా కన్వీనర్ పూరెల్ల స్వప్న గౌడ్, అసెంబ్లీ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు రామిల్ల శారద, పెద్దపల్లి మాజీ జడ్పిటిసి ఈర్ల కొమురయ్య, పెద్దపల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి, పెద్దపెల్లి పట్టణ మాజీ కౌన్సిలర్ మర్రిపల్లి సతీష్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయినీ రంజిత్, సుల్తానాబాద్ మండల కోశాధికారి ఆల్లేపు చంద్రశేఖర్, అసెంబ్లీ మాజీ అధ్యక్షులు బొంకూరి సాగర్, మాజీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బొంకూరీ అన్వేష్, బీఎస్పీ నాయకులు ఎండి సొహెల్, రమేశ్, రిట్టం ప్రశాంత్, శ్రావణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్బాల్ పోటీలకు గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థి ఎంపిక ...

**సూర్య-పెద్దపల్లి టౌన్**



శాతవాహన యూనివర్సిటీలో గురువారం నిర్వహించిన యూనివర్సిటీ లెవెల్ ఫుట్బాల్ పోటీలలో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన విద్యార్థి కే. మనోజ్ గెలుపొంది కర్ణాటక వారు జాతీయ స్థాయిలో 11 to 15 డిసెంబర్ -2023-24 నిర్వహించే సౌత్ ఈస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఫుట్బాల్ టోర్నమెంట్ లో ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ గాయత్రి విద్యాసంస్థలో చదివే విద్యార్థులకు క్రీడలలో ప్రాధాన్యత ఇస్తూ క్రీడా నైపుణ్యాలు పెంపొందించటం జరుగుతుందని, క్రీడలలో విద్యార్థులు రాణించాలని సూచనలు చేస్తూ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జే రవీందర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సింగరేణి ఎన్నికల్లో 84 బూతులు..... 39,748 ఓటర్లు

**-11 ఏరియాలో పాల్గొంటున్న 13 యూనియన్ లు**

**-27న గుర్తింపు సంఘం ఎన్నికలు**



**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణలో అతి పెద్ద సంస్థ అయినా సింగరేణి సంస్థలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. నిన్నటి వరకు తెలంగాణలో సార్వత్రిక (ఎమ్మెల్యేల) ఎన్నికలు పూర్తికాగా, ఇక సింగరేణిలో ఎన్నికల సందడి ప్రారంభమైంది. ఈనెల 27వ తేదీన గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని హైదరాబాద్ సెంట్రల్ డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ డి.శ్రీనివాసులు ప్రకటించారు. సింగరేణిలో ఎన్నికలలో టీబీజీకేఎస్, ఐ.ఎన్.టీ.యూ.సీ, హెచ్.ఎం.ఎస్, ఏ.ఐ.టి.యూ.సీ, బీ.ఎం.ఎస్ తో పాటు మరో 8 సంఘాలు పాల్గొంటున్నాయి. 13 యూనియన్లు (సంఘాలు) ఎన్నికల్లో పాల్గొంటుండగా, 39,748 మంది ఉద్యోగులు ఓట్లు వేయమన్నారు. హైదరాబాద్, కొత్తగూడెం కార్పొరేట్ లో 5 పోలింగ్ బూతులు, కొత్తగూడెం ఏరియాలో 6 బూతులు, ఇల్లెందులో 3 బూతులు, మణుగూరు లో 7, ఆర్జీ-1 లో 11, ఆర్జీ-2లో 6, ఆర్జీ- 3 లో 6, భూపాలపల్లిలో 9, బెల్లంపల్లిలో 5, మందమర్రిలో 11, శ్రీరాంపూర్ లో 15 బూతులు చొప్పున 11 ఏరియాలలో 84 బూతులు ఏర్పాటు చేశారు. 1.12. 2023 నాటికి బెల్లంపల్లిలో 985 ఉద్యోగులు, మందమర్రిలో 4,876, శ్రీరాంపూర్ లో 9,124, కార్పొరేట్ లో 1,192 మంది, కొత్తగూడెంలో 2,370, మణుగూరులో 2,414, ఇల్లందులో 603 మంది, నైనీ ప్రాజెక్టులో 2, భూపాలపల్లి లో 5,350, ఆర్జీ -1 లో 5,430, ఆర్జీ -2 లో 3,479, ఆర్జీ -3 లో 3,063, అడ్రియాలలో 944 మంది చొప్పున 39,748 మంది ఓటర్ ఉద్యోగులు ఉన్నారు. 11 ఏరియాలు...13 యూనియన్ లు...84 పోలింగ్ బూతులు...39,748 మంది ఓటర్లు, ఈ నెల 27 వ తేదీన అన్ని ఏరియాల్లో గుర్తింపు సంఘం ఎన్నికల్లో పాల్గొంటున్నారు. కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు, ఆర్జీ-1,2,3 లకు గోదావరిఖనిలో, భూపాలపల్లి, మందమర్రి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్, కొత్తగూడెం కార్పొరేట్, హైదరాబాద్ కార్పొరేట్ లో కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక ఎన్నికలు ప్రారంభం అయిన దృష్ట్యా యూనియన్ నాయకులు జంపింగ్ ల ప్రక్రియ ప్రారంభమైంది.

# ఐఎన్ టియుసి మేనిఫెస్టో ను విడుదల చేసిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి కాలరీస్ లో త్వరలో జరగబోయే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో పోటీ చేస్తున్న సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్ టియుసి) ఎన్నికల మేనిఫెస్టోను శనివారం హైదరాబాదులో తెలంగాణ ఐటి పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విడుదల చేశారు. ముందుగా ఐఎన్ టియుసి సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ తెలంగాణ కొత్త ప్రభుత్వంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీధర్ బాబుకు అభినందనలు తెలిపారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అక్టోబర్ నెలలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కోల్ బెల్ట్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి సింగరేణి కార్మికులతో ఒక



గంట పాటు ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారని గుర్తు చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం కార్మికుల కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో కృషి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 20న ఐఎన్ టియుసి జాతీయ కార్యదర్శి డాక్టర్ జి.సంజీవ రెడ్డి కోల్ బెల్ట్ లో పర్యటన విజయవంతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ పూర్తి సహాయ సహకారాలు ఐఎన్ టియుసి కి ఉంటాయని, కోల్ బెల్ట్ వ్యాప్తంగా సింగరేణి కార్మికులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను భారీ మెజారిటీ తో గెలిపించినందుకు యావత్ కార్మిక లోకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తి తో ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్ టియుసి ని అన్ని ఏరియాల్లో భారీ మెజారిటీ తో గెలిపించాలని జనక్ ప్రసాద్ కోరారు. అనంతరం ఐఎన్ టియుసి జాతీయ నేత సంజీవరెడ్డిని కలిసి మేనిఫెస్టోను అందజేశారు.

## కాంట్రాక్టు కార్మికులకు సీఎంపిఎఫ్ లెక్కలు సరిచేసి ఇవ్వాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు సీఎంపిఎఫ్ లెక్కలు సరిచేసి ఇవ్వాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి అశోక్ లు డిమాండ్ చేశారు. సీఎంపిఎఫ్ లెక్కలు సరిచేసి ఇవ్వాలని ఆర్జీ-2 పర్సనల్ మేనేజర్ రాజేంద్ర ప్రసాద్ కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ లు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ విభాగాల్లో పని చేస్తున్నటువంటి కాంట్రాక్టు కార్మికులకు ప్రతి నెల వేతనంలో సీఎంపిఎఫ్ రికవరీ చేసి కార్మికుల యొక్క ఖాతాలో జమ చేస్తున్నటువంటి డబ్బులు కార్మికులకు రావలసిన అంత కాకుండా అతి తక్కువ గా మరియు కొంతమంది కార్మికులకు జీరోగా మరి కొంతమంది కార్మికులకు జమ చిట్టీలు రాకపోవడం లాంటి విషయాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని సింగరేణి అధికారులతో మాట్లాడి సరి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అదే విధంగా కార్మికుల యొక్క వివరాలను రాతపూర్వకంగా ఇవ్వాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి.రాము, వెంకటేష్, సారయ్య, నాగేష్, సమ్మయ్య, నాగరాజు, మహేందర్, వీరస్వామి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ త్వరలో కోలుకోవాలని అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు..

**సూర్య మల్యాల**



బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రమాదవశాత్తు ఆయననివాసంలో కాలు జారి పడడంతో ఎముక విరగడం తో చికిత్స పొందుతున్న కెసిఆర్ త్వరగా కోలుకోవాలని శనివారం మాజీ ఎమ్మెల్యే సుంకేరవిశంకర్ కొండగట్టుశ్రీఆంజనేయులుస్వామివారిని దర్శించుకొనిఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ కార్యక్రమంలో సర్పంచుల పోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ ముత్యంపేటసర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి పోతారం నూక పెల్లి సింగల్ విండో చైర్మన్ లు సాగర్ రావు మధుసూదన్ రావు జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి సుభాన్ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అజార్ బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆసం శివకుమార్ కొండగట్టు ఆలయడైరెక్టర్ జున్ను సురేందర్ బిఆర్ఎస్ నాయకులు కోటేశ్వరరావు తాటిపాముల రాజేందర్ తిరుపతి దొనకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ పదవికి పాడి కౌశిక్ రెడ్డి రాజీనామా

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుడుగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి శనివారం తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి అందజేశారు. దీంతో ఆయన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి శాసనసభ్యుడి హోదారోజు అసెంబ్లీకి వెళ్లారు. తను శాసనసభ సభ్యుడిగా చివరి శ్వాస వరకు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు తోడుగా ఉంటానని కౌశిక్ రెడ్డి అన్నారు.

## కిడ్నీ బాధితునికి ఆర్థిక సహాయం అందజేత

**సూర్య మల్యాల**



మల్యాల మండలం తక్కళ్ళపెల్లి గ్రామానికి చెందిన దూల హన్మయ్య రెండు కిడ్నీలు చెడిపో వడంతో శనివారం మల్యాల మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకులు గుండేటి రవితేజ, సంతోష్ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని వారికి నిత్యావసర వస్తువులు25 కేజీలబియ్యం 5000 వేల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ముత్యం శంకర్, పొన్నం సాయి, ఉంగరాల గణేష్ మరియు గ్రామస్థులు వినోద్, చందు, మణి, రాఘవేంద్ర , రాజు, నవీన్, మహేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు..

## మహిళల ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని శనివారం హుజురాబాద్ బస్టాండ్ లో అధికారులు ప్రారంభించారు. హుజురాబాద్ బస్ డిపో మేనేజర్ పి. అర్పిత, హుజురాబాద్ ఎక్సైజ్ సీఐ దుర్గ భవాని లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ మహిళల సాధికారతకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మహిళలు ఇప్పటి నుండి తమ అవసర నిమిత్తం రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ బస్సులో ప్రయాణించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సులో మహిళలతో పాటు కొంత దూరం ప్రయాణించిన ప్రణవ్ బాబు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలను మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సూపరిండెంట్ సురేందర్, పలువురు ఆర్టీసీ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు..

**సూర్య బోయిన్ పల్లి**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బి సి సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్ అధ్వర్యంలో లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి బాణాసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు పథకాలను అమలు చేయడం జరిగిందనీ అన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం ,ఆరోగ్య శ్రీ పతకం పది లక్షల వరకు కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్యం అమలుకు శ్రీకారం చుట్టారు అని అన్నారు.తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మానువాడ సింగిల్ విండో చైర్మెన్ వేసిరెడ్డి దుర్గారెడ్డి , మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగుల కనకయ్య ఎంపిటిసి ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ , మండల ఉపాధ్యక్షులు బోయిన్ ఎల్లేష్ యాదవ్ నాయకులు బాలగోని శ్రీనివాస్ గౌడ్, నాగుల వంశీ, జంగం అంజయ్య ,హమ్మేద్ హుస్సేన్,పిట్టల మోహన్,గడిల మోహన్,మ్యాన కరుణాకర్, గుంటి జలంధర్ ,నల్లగొండ శ్రీనివాస్ ,అమ్మిగల్ల గోపాల్, మెరుపుల జలంధర్ ,తదితరులు ఉన్నారు.

## ఆనందికి సిల్వర్ మెడల్..!

**సూర్య, సెంటినరీ కాలనీ**



హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం కేంద్రంగా ఎస్. జీ. ఎస్. ఐ ఆధ్వర్యంలో ఈ నెల 7 నుంచి 9 వరకు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. అండర్-14 ఇయర్స్ 600 మీటర్ల పరుగు పందెంలో కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి భారతి - శంకర్ ల రెండవ కుమార్తె నల్లవెల్లి ఆనంది సిల్వర్ మెడల్ సాధించింది. ఆనంది ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్ లో 9వ తరగతి చదువుతుంది. కమాన్ పూర్ విద్యార్థిని ఆనంది సిల్వర్ మెడల్ సాధించడం పట్ల కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు అభినందనలు తెలియజేశారు.

## మంత్రిని కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు

**సూర్య - సుల్తానాబాద్**



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన ఐటీ శాఖ, పరిశ్రమల శాఖ, శాసనసభ వ్యవహారాలు శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబును, బిసి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లను హైదరాబాద్ లో శనివారం సుల్తానాబాద్ యువజన కాంగ్రెస్ నాయకులు బొంగోనీ అనిల్ గౌడ్, వేముల అనిల్ గౌడ్, ఉట్ల వర ప్రశాంత్ లు కలిసి పుష్ప గుచ్చం అందించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## పాత్రికేయుని మృతి పట్ల గోపా సంతాపం

**సూర్య,రాయికల్**



రాయికల్ లో ఇటీవల మరణించిన సీనియర్ పాత్రికేయుడు ముంజ ధర్మపురి మృతికి గోపా మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం సంతాపం పాటించారు. ఈ సందర్భంగా నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. అనంతరం పాత్రికేయుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు బత్తిని నిరంజన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పోతుగంటి సురేష్ గౌడ్, కోశాధికారి గుగ్గిళ్ళ రాము గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు పొన్నం రమేష్ గౌడ్,మోసరపు శ్రీధర్,రాజేందర్, సాగర్,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## "కవ్వంపల్లికి" స్వాగతం పలికేందుకు శనిగరం కు తరలిరావాలి

**- మండల పార్టీ అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి**

**సూర్య, ఇల్లంతకుంట..**

మానకొండూరు ఎమ్మెల్యేగా కవ్వంపల్లి సత్యనారాయణ ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసి తొలి సారిగా నియోజకవర్గానికి ఆదివారం రానున్న సంధర్భంగా సిద్దిపేట జిల్లా సరిహద్దు గల శనిగరం క్రాస్ రోడ్ వద్దకు నాయకులు,కార్యకర్తలు భారీగా తరలిరావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి శనివారం ప్రకటనలో పిలుపునిచ్చారు. శనిగరం క్రాసింగ్ నుండి ఉదయం 09 గంటలకు ప్రారంభమయి శంకరపట్నం వరకు ర్యాలీ బైక్ ర్యాలీ వున్నట్టు తెలిపారు.విజయవంతం చేయాలని కోరారు.

## కెసిఆర్ కోలుకోవాలని ఆలయాల్లో పూజలు

**సూర్య, రాయికల్**



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కోరుతూ కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయంలో ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. డాక్టర్ సంజయ్ కుమార్ రెండవసారి ఎమ్మెల్యేగా విజయం సాధించినందుకు గాను,కెసిఆర్ త్వరగా కోలుకోవాలని పూజలు చేయడం జరిగింద నీ ఎంపీపీ సంధ్యారాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తిని రాజేశం,ఎంపీటీసీ మందుల శ్రీనివాస్,ఆలయ చైర్మన్ ధన కంటి ప్రవీణ్, నాయకులు చిన్న నరసయ్య,సరిపోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య మల్యాల**

కాంగ్రెస్ అధినేత్రిసోనియాగాంధీ జన్మదిన వేడుకలు సందర్భంగా మల్యాల మండల కేంద్రం బ్లాక్ చౌరస్తాసోనియాగాంధీ గుడి వద్ద శనివారంమండల కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి యువజన మండల అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డిమారంపల్లి గంగాధర్ దిండు ప్రవీణ్ కుమార్ లక్ష్మణ్ చారి శ్రీకోట శ్రీకాంత్ తాళ్ల హరినాథ్ ఆగంతపువంశధర్ దూడం రామాంజనేయులు నక్క అనిల్ జలం తోడేటి బాబు సాయి తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్లలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియాగాంధీ 77 వ జన్మదిన వేడుకలను సిరిసిల్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని ఆమెకు తెలంగాణ ప్రజలు ఎంతో రుణపడి ఉంటారని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యానించారు

**- మేం తలుచుకుంటే బిఆర్ఎస్ లో ముగ్గురే మిగులుతారు**

**- సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి**

కాంగ్రెస్ పార్టీ తలుచుకుంటే తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే మిగులుతారని ఆ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. స్థానిక అంబేద్కర్ చౌక్ లో ఏర్పాటుచేసిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలు సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసిల్లలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ గెలుపు గెలుపే కాదన్నారు. లక్ష మెజారిటీతో గెలుపొందుతానని ప్రగల్బాలు పలికిన కేటీఆర్ కేవలం 30 వేల ఓట్లతో అత్తెసరు గెలుపు పొందారని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో డబ్బు పంచను, మద్యం పంచను అంటూ సవాల్ చేసిన కేటీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బు,మద్యం విపరీతంగా పంచి అధికార దుర్వినియోగం చేసి గెలుపొందాడని విమర్శించారు.గెలుపును బలుపుగా మార్చుకొని ఇష్టమున్నట్లు మాట్లాడితే సహించబోమని ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి హెచ్చరించారు. ప్రజలను నాయకులను భయపెట్టి ఎన్నికల్లో గెలుపొందిన కేటీఆర్ ది ఒక గెలుపేనా అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామన్నారు. అందుకు నిదర్శనంగా ప్రగతి భవన్ కు ఉన్న ముళ్ళ కంచెలను బద్దలు కొట్టి తొలి అడుగు వేశారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన ప్రజా దర్బార్ కు ప్రజలు వేలాది సమస్యలతో వస్తున్నారని,ఒక్కొక్కటిగా ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల అమలు తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అన్న కేకే మహేందర్ రెడ్డి,సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా నేటి రోజున రెండు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,పార్టీ నాయకులు సంగీతం శ్రీనివాస్, నాగుల సత్యనారాయణ, గోలి వెంకటరమణ, ఎల్లే లక్ష్మీనారాయణ, తిరుపతి రెడ్డి, మహిళా నాయకురాలు కాముని వనిత,మడుపు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజారంజక పాలననే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలైన 6 గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనకు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గొట్టే రుక్మిణి, తాల్లపెల్లి ప్రభాకర్, మాజీ సర్పంచ్ అబ్దుల్ రషీద్,యూత్ అధ్యక్షుడు బొర్ర రవీందర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ముదాం సత్యం,మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అజీమ్ పాషా,మహిళ విభాగం మండల అధ్యక్షులు దప్పుల అంజవ్వ, గ్రామ శాఖ అధ్యక్షుడు మాందాల లింబయ్య, నాయకులు పెంతల శ్రీనివాస్,వెంగల వెంకన్న రాస రవి,మధుకర్ రెడ్డి,కమలాకర్ సదానందం, ఆగేష్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వృద్ధాశ్రమంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మా వృద్ధాశ్రమంలో నిర్వహించారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ నాయకులు గంభీరావుపేటలోని మా వృద్ధాశ్రమంలో నర్సింలు, మల్లేష్ లు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సోనియ గాంధీకి తెలంగాణ ప్రజలు రుణపడి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్, కాంగ్రెస్ నాయకులు ఒగ్గు బాలరాజు, సంతోష్ గౌడ్, గంట బుచ్చయ్య, తిరుపతి గౌడ్, పంధిర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీజన్మదిన వేడుకలు

**సూర్య.ఇల్లంతకుంట**



సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూ0పల్లి రాఘవరెడ్డి అధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేస్తూ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల,గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య తంగళ్లపల్లి**



సారంపల్లి లో గ్రామంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగ్గిళ్ళ రాములు , యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు , AICC మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్ , సారంపల్లి గ్రామ ఉప సర్పంచ్ గుండి పరశురాములు , వార్డ్ మెంబర్లు గుగ్గిళ్ళ సాయిరాం , గుండి పరశురాము , కోలా గంగారాం , గుగ్గిళ్ళ బుగ్గరాజు , బాలసాని పోచయ్య , గుగ్గిళ్ళ శ్రీనివాస్ , గుగ్గిళ్ళ తిరుపతి , గుండి రాము ,దాసరి తిరుపతి, సతీష్, కిషన్, మధు, దేవదాస్,ప్రేమ్,అభిషేక్, నరేందర్,మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ త్వరగా కోలుకోవాలని పూజలు చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

**సూర్య తంగళ్లపల్లి**



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని, ఆయురారోగ్యాలతో బాగుండాలని బిఆర్ ఎస్ నాయకులు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడిగల మానస రాజు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజ బింకర్ రాజన్న, ఎంపీటీసీ కోడి అంతయ్య, సిరిసిల్ల పాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక వన భోజనాలు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి రామాలయ మిత్ర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గాయత్రీ ఆశ్రమం లో కార్తీక దామోదర కళ్యాణం నిర్వహించి,కార్తీక వనభోజనాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అధ్యక్ష, కార్యదర్శులు బండి తిరుపతి, తెంబరవేణి రాము గజభీంకార్ రాజన్న,మచ్చ ఆంజనేయులు, రాపెల్లి ఆనందం, బాదం ప్రకాశ్,రవీందర్, శ్యామ్, శ్రీనివాస్, ప్రసాద్, యాదగిరి,రమేశ్ మొగులాజి, ఆంజనేయులు, జయరాంరెడ్డి,దేవదాస్, రాజేశం, రవి ,వెంకటేశం, నాంపల్లి, రాజు, నర్సయ్య, చంద్రమౌళి,మహిళలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

**సూర్య కోనరావుపేట**



ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన కొనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు జిల్లెల్ల లక్ష్మారెడ్డి పశువుల మేత కోసం రూ20 వేల విలువైన గడ్డి కట్టలను కట్టించి వ్యవసాయ పొలం వద్ద పెట్టుకున్నాడు. శనివారం సాయంత్రం గడ్డికట్టలకు మంటలు చెలరేగడంతో గమనించిన స్థానిక రైతులు ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించగా వేములవాడ ఫైర్ ఆఫీసర్ కమలాకర్ ఆధ్వర్యంలో సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు.సుమారు రూ. 20వేల నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయాడు




## ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుంది

**సూర్య. ఇల్లంతకుంట**




అసెంబ్లీ ఎన్నికల్లో రూపొందించిన మేనిఫెస్టో హామీలన్నీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నెరవేరుస్తుందని నియోజక వర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, మండల పార్టీ అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి లు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ అవరణలో ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'మహిళలకు ఉచిత బస్సు కు జెండా ఊపి ప్రారంభించారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు రూ. 10 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గుడిసె ఐలయ్య యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు బాల పోచయ్య, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బదుగు లింగం, టౌన్ అద్యక్షుడు మామిడి నరేష్,మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు భాగ్యలక్ష్మి, జ్యోతి, సుజాత, కాసు పాక రమేష్ ,ప్రధాన కార్యదర్శి సంపత్ రెడ్డి, ఎల్లారెడ్డి, రమేష్ రెడ్డి, ఎండి జమాల్, దొంతి మల్లయ్య, రవి, నారాయణ గౌడ్, రాజేశం, మచ్చ రాజేశం, శంకర్ సావనపల్లి శంకర్, రమేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కోలుకోవాలని రామలింగేశ్వరుడికి పూజలు

**సూర్య. ఇల్లంతకుంట**



మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని మండలం లోని జంగంరె డ్డిపల్లి శ్రీరామలింగేశ్వర స్వామి మండల బి ఆర్ ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు బిఆర్ఎస్ నాయకులు చెరుకుపల్లి రాజ రెడ్డి,తూముకుంట శ్రీలత నరేందర్, రెడ్డి, కూనబోయిన భాగ్యలక్ష్మి బాలరాజు, కట్ట వెంకట్ రెడ్డి, సిద్ధం శ్రీనివాస్, కెవియన్ రెడ్డి,పరుశరా ములు గౌడ,తడకపల్లి భూమయ్య,రమేష్, ఎంద్ర చందన్, సలీం, బుర్ర బాలకిషన్, ఆవారా బాబు, రఘు,రమేష్, మధు,నవీన్,జనార్ధన్, నాగరాజ్, మధు, విక్కీ, కిరణ్, చింటూలు పాల్గొన్నారు

## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు అందజేశారు.కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీ వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని,తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియా గాంధీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చక్రధర్ రెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు,మాజీ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్,యేళ్ళ లక్ష్మీనారాయణ,కాముని వనిత, స్వరూప, మడుపు శ్రీదేవి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం పరిమితి పెంపుతో పేద కుటుంబాలకు మేలు

## - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి -మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి మహిళా ప్రయాణికులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన కలెక్టర్

**02 సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం పరిమితి రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంపుతో పేద కుటుంబాలకు మేలు జరుగుతుం దని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. హైదరాబాద్ లో సిఎం రేవంత్ రెడ్డి మహాలక్ష్మి, చేయూత పథకాలకు ప్రారంభించిన అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యానికి నిర్దేశించిన మహాలక్ష్మి పథకాన్ని సిరిసిల్లలో డా.బి ఆర్ అంబేద్కర్ కూడలి లో, ఆరోగ్య శ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచే చేయూత పథకాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో శనివారం కలెక్టర్ అనురాగ్ జయంతి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం జీరో చార్జీ టికెట్‌ను , ఆరోగ్య శ్రీ లోగో, పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంపానల్డ్ ఆసుపత్రుల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం పరిమితి పెంపు అమలులోకి వస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ కింద ఒక ఫ్యామిలీకి రూ.10 లక్షల వరకు వైద్య సహాయం అందించడానికి ప్రభుత్వం తీసుకున్న ముందడుగుతో ఆరోగ్యశ్రీ ఎంపానల్డ్ ఆసుపత్రుల్లో రూ.10 లక్షల వరకు చికిత్సలు ఉచితంగా లభిస్తాయని చెప్పారు. పేద ప్రజలకు ఈ రోజు ఎంతో సంతోషకరమైన రోజని జిల్లా కలెక్టర్ తెలిపారు . ఆరోగ్యశ్రీ పథకం కింద



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 1,73,974 పేద కుటుంబాలకు లబ్ధి చేకూరనుందన్నారు. మహిళలకు పల్లె వెలుగు , ఎక్స్ప్రెస్ ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యానికి నిర్దేశించిన మహాలక్ష్మి పథకం మంచి పథకమని మహిళా సాధికారిత దోహదం చేస్తుందన్నారు. ముఖ్యంగా పేద మహిళలకు ప్రయాణ ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మహిళా ప్రయాణికులతో కలిసి ఆర్టీసీ బస్సులో అంబేద్కర్ కూడలి నుండి రగుడు వరకు బస్సులో ప్రయాణించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి , కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి కొండల్ రావు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ సుమన్ మోహన్ రావు గారు, జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మురళీధర్ రావు గారు, జిల్లా ఆస్పత్రి ఆర్ఎంవో సిహెచ్ సంతోష్ గారు, జిల్లా ఆరోగ్యశ్రీ టీం లీడర్ తిరుపతి, సిరిసిల్ల డిపో మేనేజర్ ఎన్.మనోహర్, ట్రాఫిక్ ఇంచార్జి ఎల్.సారయ్య, మెకానికల్ ఇంచార్జి ఎకె.ఖాన్ , ప్రోగ్రాం ఆఫీసర్స్, డాక్టర్స్ , పారామెడికల్ సిబ్బంది, నర్సింగ్ స్టూడెంట్స్ , ఆర్టీసీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### మహాలక్ష్మి పథకం నిబంధనలివే..

1) తెలంగాణకు చెందిన మహిళ అయి ఉండాలి. స్థానికత ధ్రువీకరణ కోసం గుర్తింపు కార్డులు ఆధార్, ఓటరు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి కార్డులు ప్రయాణ సమయంలో కండక్టర్లకు చూపించాలి.

2) అన్ని వయసుల మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఈ సదుపాయం వాడుకోవచ్చు.

3) తెలంగాణ సరిహద్దు లోపల ఎక్కడైనా ఉచితంగా ప్రయాణించొచ్చు.

4) పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులతో పాటు, హైదరాబాద్‌లో నడిచే సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించొచ్చు.

5) బయటి రాష్ట్రాలకు వెళ్లే పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో తెలంగాణ సరిహద్దు వరకే ఉచితంగా వెళ్లగలరు, తరువాత టికెట్ కొనాలి.

6) ప్రయాణంలో కిలోమీటర్ల పరిధిపై ఎలాంటి పరిమితులు లేవు.

7) ప్రయాణించే ప్రతీ మహిళకు 'జీరో టికెట్' ఇస్తారు.

8) మహిళలు ప్రయాణించిన దూరాన్ని బట్టి ఆ మొత్తం ఛార్జీని ప్రభుత్వం టీఎస్ఆర్టీసీకి చెల్లిస్తుంది.

ఈ పథకం కింద మహిళలకు త్వరలో ప్రభుత్వం 'మహాలక్ష్మి స్మార్ట్ కార్డ్' అందించనుంది.







# ఆరు గ్యారంటీలు

## గ్యారంటీగా అమలు

**- ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



ఎన్నికల సందర్భంగా కాంగ్రె స్ ప్రకటించినటువంటి ఆరు గ్యారంటీ ల అమలు ప్రారం భమైంది. నూతన రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ఆరు గ్యారెంటీ ల అమలు ప్రారంభమైంది. రాష్ట్ర మహిళలకు మహాలక్ష్మి పథకం పేరిట ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షల పెంచే మరో పథకాన్ని జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో శనివారం మధ్యాహ్నం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, ఆర్టీసి రీజనల్ మేనేజర్ తో కలిసి జండా ఊపి ప్రారంభించారు. మహాలక్ష్మి పథకం కింద బస్సులో ప్రయాణించే మహిళలకు జీరో టికెట్ జారీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన 6 గ్యారంటీల అమలుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేగం పెంచిన సంగతి తెలిసిందేననీ ఈ సందర్భంలో శనివారం రెండు పథకాలను అమల్లోకి తీసుకువచ్చిందని వివరించారు. ఈ పథకం కింద ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించాలనుకునే మహిళలు రాష్ట్రంలో నివసిస్తున్నట్లుగా చిరునామాను పేర్కొంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే వివిధ గుర్తింపు కార్డులను చూపించాల్సి ఉంటుందన్నారు. ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ ఏదైనా ఒకటి చూపించాల్సి ఉంటుందని ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం అమలుకు అవసరమైన ఏర్పాట్లు ప్రభుత్వం పూర్తిగావించిందని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని మహిళలతో పాటు బాలికలు, ట్రాన్స్ జెండర్లకు కూడా వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ శ్రీమతి షేక్ యాస్మిన్ బాషా ఈ సందర్భంగా వివరించారు. అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచే మరో పథకాన్ని కూడా ప్రారంభించారు. మొట్టమొదటగా ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలుపై రెండు రోజుల్లోనే రెండు పథకాలకు శ్రీకారం చుట్టడం పట్ల పలువురు మహిళలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మహాలక్ష్మి పథకం తీరును ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి గాను జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి డిపోల బస్సులను సుందరంగా తీర్చిదిద్ది, పట్టణంలోని ప్రధాన వీధులగుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టిసి రీజనల్ మేనేజర్ సుచరిత, డిపో మేనేజర్ లు, సిబ్బంది, జిల్లా అధికారులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అనే నేను...

## -ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన రాజ్ ఠాకూర్

## -తట్టా, చెమ్మస్ తో సింగరేణి కార్మికుడి దుస్తుల్లో అసెంబ్లీకి

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం నియోజకవర్గం నుండి శాసనసభ్యుడిగా అసెంబ్లీలో అడుగు పెట్టాలనే తన 15 ఏళ్ల కల సాకారమైన శుభ సమయంలో మొదటిసారిగా మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ శనివారం తెలంగాణ అసెంబ్లీలో అడుగు పెట్టారు. భార్య మనాలి ఠాకూర్, కూతురు మనసారెడ్డి, కుమారుడు ప్రతీక్ ఠాగూర్ తో పాటు ఇతర కుటుంబ సభ్యులతో తట్టా, చెమ్మస్, నీలిరంగు దుస్తులు ధరించి ఎమ్మెల్యే హెూదాలో రాజ్ ఠాకూర్ అసెంబ్లీకి వెళ్లడం అందరి దృష్టిని ఆకర్షించింది. తాను సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తాననే సంకేతాన్ని ఆయన తెలంగాణ సమాజానికి చెప్పినట్లు కనిపించింది. అనంతరం అసెంబ్లీలో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ రాజ్ ఠాకూర్ తో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయించారు. మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అనే నేను.. శాసనసభ సభ్యునిగా ఎన్నికైనందున శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని భారతదేశ సార్వభౌమాధికారాన్ని సమగ్రతను కాపాడుతానని నేను స్వీకరించబోయే కర్తవ్యాన్ని శ్రద్ధాసక్తులతో నిర్వహిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. తెలంగాణ శాసనసభ సభ్యుడినైన మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అనే నేను.. సభ నియమాలకు కట్టుబడి ఉంటానని వాటిని అనుసరిస్తానని సభ మర్యాదలను పాటిస్తానని సాంప్రదాయాలను గౌరవిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను... అంటూ ప్రమాణ స్వీకారం చేశారు.



# వయస్సు పతిమితి లేకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

## - జిల్లా కలెక్టర్ యాష్మన్ భాషా - జగిత్యాలలో రెండు గ్యారంటీల స్కీములు ప్రారంభం

**సూర్య జగిత్యాల**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర మహిళలకు మహాలక్ష్మి పథకం పేరిట ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షల పెంచే మరో పథకాన్ని జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో శనివారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, ఆర్టీసి రీజనల్ మేనేజర్ సూచరితతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. మహాలక్ష్మి పథకం కింద బస్సులో ప్రయాణించే మహిళలకు జీరో టికెట్ జారీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన 6 గ్యారంటీల అమలుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేగం పెంచిన సంగతి తెలిసిందేననీ పేర్కొ న్నారు. ఈ సందర్భంలో శనివారం రెండు పథకాలను అమల్లోకి తీసుకువచ్చిం దని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే వివిధ గుర్తింపు కార్డులను చూపించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం అమలుకు అవసరమైన ఏర్పాట్లు ప్రభుత్వం పూర్తిగావించిందని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని మహిళలతో పాటు బాలికలు, ఉద్యోగులు, ట్రాన్స్ జెండర్లకు కూడా వర్తిస్తుందని వివరించారు. సమాజాన్ని తీర్చిది ద్దడంలో మహిళల పాత్ర కీలకమని చెబుతూ కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పుట్టినరోజు పురస్కరించుకుని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో5లక్షల నుండి 10 లక్షల వరకు పెంచి అమలు చేస్తున్నామని జీవన్ రెడ్డి తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టారని దీంతో నిరుపేదలకు కార్పొరేట్ వైద్య సదుపా యాలు అందించమని ఇప్పుడు 10 లక్షలకు పెంచామని వివరించారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యంతో ఆర్టీసీ బాధ్యత మరింత పెరిగిం దన్నారు. గత నాలుగేళ్ళ క్రితం నిలిచిపోయిన బస్సు రూట్లను బస్సులను నడిపించాలని ఆర్ఎంకు సూచిం చారు. ఆర్టీసీ బస్సుల్లోనే భద్రతతో కూడిన రవాణా సౌకర్యం ఉంటుం దన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమిట్ మెంట్ ఉన్న నాయకుడని ఇచ్చిన హామీలను నెరవేరుస్తాడ న్నారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ మహిళలకు చేయుతని వ్వడానికే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచి పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై రెండు రోజుల్లోనే రెండు






పథకాలకు శ్రీకారం చుట్టడం పట్ల పలువురు మహిళలు హర్షం వ్యక్తం చేశారు. స్టూడెంట్స్ కి సువర్ణకావశమని తెలి పారు. మహిళలు సంతోష ంగా ఉంటేనే సమాజం బాగుంటుందని పేర్కొ న్నారు. అనం తరం మహా లక్ష్మి పథకం తీరును ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి గాను జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి డిపోల బస్సులను సుందరంగా తీర్చిదిద్ది, పట్టణంలోని ప్రధాన వీధులగుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టిసి కరీంనగర్ రీజనల్ మేనేజర్ సుచరిత, డిపో మేనేజర్ సునీత,మాజీ మున్సిపల్ చైర్మన్లు విజయలక్ష్మి, నాగభూషణం, కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్, సర్పంచులు తాటిపర్తి శోభారాణి, పొగళ్ల సంధ్యారాణి, ఎంపిపి మసర్ధి రమేష్, ఎంపిటిసి విజయలక్ష్మి,మన్సూర్ అలీ, రఘువీరగౌడ్, డిఇ రాజేశ్వర్, డిపిఓ దేవరాజు జిల్లా అధికారులు నరేష్, రవీందర్, ఆర్టిఓ వంశిధర్, జగన్మోహన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్ , శ్రీనివాస్, గాయత్రి, మధురిమ, మమత,నిహారిక మహిళలు పాల్గొన్నారు.